పాలగుమ్మి పద్మరాజు



# రంగభూమి

"బాంగ్లాదేశ్‌ను గుర్తించాలి," అన్నాడు వక్త కళ్ళు మూసుకుని ఎడం చేత్తో ఉపన్యాసాన్ని మరి కాస్త ఒత్తుతూ. తల ఊపు కాస్త క్రాపు చెదరగొట్టింది. పెదవుల మీద పరికారపు చిరునవ్వు. మూసిన కళ్ళు చిరునవ్వుతో మరి కాస్త మూసుకున్నాయి.

నోరంతా సిగరెట్టు కోరింది. సభలో కాల్చడానికి వీల్లేదు. కొనలేను కూడా. తెలిసే జేబు తడుముకున్నాను. రెండు రూపాయి కాగితాలూ భద్రంగా ఉన్నాయి. ఉన్నది రెండే.

"ఇది జాతీ - మత - ప్రశ్న కాదు. మానవ సమస్య. మానవ సమస్య. హిందూ కాదు. ముస్లిమ్ కాదు. మానవ సమస్య."

మళ్ళీ కాస్త క్రాపు గెంతింది. క్రాపులో పాయ. ఎడం చెయ్యి ఊపినప్పుడల్లా ఎగిరి యథాస్థానంలో పడుతుంటుంది. అతడు శరీరం అంతటితోటీ ఉపన్యసిస్తాడు.

"అమెరికా సంగతేంటి? అమెరికా? ఆళ్ళకి మందు గుండి స్తన్నారంటగా? పాకీస్తానోళ్ళకి?"

కళ్ళు సగం మూసుకుని అడిగాడు మా ముందు వరుసలో కూర్చున్న వయోవృద్ధు. మూడు నాలుగు రోజుల వయసు గల తెల్లటి గడ్డం బూరుగు దూదిలా నల్లటి డొక్కు దవడల మీద అంటుకుని ఉంది. అడుగుతున్నప్పుడు నోరు ఎడం పక్కకి ఎక్కువ సాగింది. చూపులేని చూపులు అతని ఎదుట కూర్చున్న ఆసామీ మెడ మీద కదలకుండా నిలిచాయి.

చాలా సేపుగా ముక్కుకి తగులుతున్న సారా వాసన యిప్పుడు మెదడుకి తగిలింది.

"ఉష్." అన్నాడు నా వరసలో ఎడం పక్క నాలుగో ఆసామీ.

"ఏం? అమెరికా సంగతేంటని అడక్కూడదా? మరి చైనా ఆళ్ళు...."

"షటప్." సభలో ఎక్కడో మరో గొంతు.

నోరు ఆకలిగా ఆరిపోయింది. సారా వాసన ఆకలి రేకెత్తించింది. లేచి మెల్లగా వరస చివర వరకూ వచ్చాను నలుగుర్ని దాటి. అడ్డతాడు కింద నించి వంగి నడవలో పడ్డాను.

సభలో నిమ్నోన్నత జాతుల మధ్య నడవలో.

"అందుచేత మనం బ్యాంగ్లాదేష్‌ను వెంటనే...."

పేవ్‌మెంట్ మీదికి వచ్చేసరికే నా కన్న ముందు జాగర్త పడ్డ జనం తోసుకుంటూ పోతున్నారు-బస్ స్టాపుల దగ్గరికి.

జేబు తడుముకున్నాను. లేని సిగరెట్ల కోసం. కాదు ఉన్న రెండు రూపాయి నోట్ల భద్రత కోసం. నా భుజం తట్టారెవరో. వెనక్కు తిరిగి చూశా. రామసుబ్బు. మీటింగుకొచ్చాడా? అలాంటి అభిరుచులు అతనికున్నాయని నేననుకోలేదు.

జనం పలచగా ఉన్న వేపుఅనుకోకుండా నడిచాం. ఒక టాక్సీ మమ్మల్ని మొగమాట పెట్టడానికి మెల్లగా ఆగుతూ మా పక్కగా సాగింది. చెయ్యి ఊపాడు రామసుబ్బు.

"మీ ఇల్లెక్కడ?"

"రాయపేట."

"ఎక్కు."

ఎక్కాకేం జేస్తాడు? ఎక్కి జేబులో రెండు రూపాయిలూ తడుము కున్నాడు.

"మొదల్లే మాంబళ త్తిలే ఎన్నై ఉట్టిట్టు — అప్పరం రాయపేట-"

నా గుండీలు కాస్త బొడ్డ దాకా జారాయి. రామసుబ్బు నాతో మాట్లాడుతూనే డ్రైవర్‌కి దారి చెప్తున్నాడు.

"ఫస్టువి-వాడు క్లబ్బు జాయిన్ కొట్టి వాడు తీస్తినంటే పన్నెండు గుంటలోనికి పోతే షో అయేదాన్కి ఛాన్సుంది. పోతివి షో ఆల్‌కౌంట్. రాలే: చక్రంగా డు డీల్ ఫుల్ కౌంట్, మూత్తి వరణు.... మెళ్ళమా అప్పో ఇడతుపక్కం ...ఫూల్ పోచ్. అంబదురుబా...." నా జేబులో రెండే. రామసుబ్బుడిగాడు మీటరు మీద మాట అరవై జేబులో డబ్బు చాలదు. ఇంట్లో లేదు. రాత్రి పదిగంటలవేళ పక్కఇంటి వాళ్ళని లేపి అప్పు అడగాలి. రొద్దు వాచి ఇచ్చి రేపు రమ్మంటాను. అయితే సిగరెట్లు ఎందుకు కొనకూడదు? కొనలేదు.

ఇంటి ముందు ఆగింది. 'మూణు ఇరువదు.'' జేబు తడుముకున్నాడు. పోయిన పది రూపాయిలనోటు కోసం లాగ.

"ఎన్నసార్?"

పది రూపాయిలు ఎక్కడో పోగొట్టుకున్న కాల్పనిక సత్యం మాటల్లోకి అనువదించ బోతుంటే.

"అమ్మయ్య: వొచ్చావా? ఆస్తి పరుడి గొంతు. మా ఇంటి కిటికీలోంచి తొంగిచూసింది.

"టాక్సీ ఉంచు మనం పోవాలి."

ప్రాణం లేచొచ్చింది.

"వెధవ మీటింగులూ నువ్వూ. సాయంత్రం నించి ఫోన్ చేస్తున్నా. ఆరోసారి చేస్తే ఇంక ఆవిడ తిడతారని వొచ్చేశా - ఎప్పటికన్నా రాకపోతావా అని." .

"పాపం! ఎంత భయం నేనంటే." అంది మా ఆవిడ అరుగు మీద నిలబడి. కోటు లోపల చంకకింద ఎత్తుగా కనబడ తోంది అతనెక్కుతుంటే సరుకు. పెద్ద మా ఆవిడికి కనబడకుండా దాపరికం!

"ఎన్ని గంటలకి!" మా ఆవిడ వేసింది సబబైన ప్రశ్నే.

"ఎందు కండీ - పదీ పదిన్నర లోపుగా...."

"ఈ రాత్రా, రేపొచ్చేద్దున్నా?" అదీ సబబైన అనుమానమే.

టాక్సీ కదిలాక. ఇంక ధైర్యంగా సిగరెట్లకి రెండు రూపాయలు పెట్టుబడి పెట్టొచ్చుననిపించింది. పిచ్చి ఆలోచన ఆస్తిపరుడుండగా నేనెందుకు కొనడం?

ఆస్తి పరుడి పేరు సోమసుందరం. 'సోమ్స్' అంటాం. గల్ఫ్‌వద్ద ఫార్‌సైట్ సాగాలోని ప్రసిద్ధి ఆస్తిపరుడి పేరు. అంచేతే ఆస్తిపరుడుకూడా.

"ఏమిటి విశేషం?"

ప్రశ్నలో కుతూహలం లేదు "విశేషం" ఏదైనా దక్కేది అనుభవం. చెయ్యి జేబు వెతికింది. రెండు రూపాయిలు కోసంకాదు. అలవాటు కొద్దీ. సిగరెట్లు కోసం. సోమ్స్ ఆత్రంగా తీసి ఇచ్చాడు. సిగరెట్టుపెట్టీ అగ్గిపెట్టీ. ఎందుకీ అతిమర్యాద? ఏదో ఉంది నాతో పని. నాతో ఏం పనుంటుంది వీడికి? పేరుతప్ప డబ్బులేని రచయితతో?

టాక్సీ పంపేస్తుంటే అడిగాను. "తిరిగి ఇళ్ళకి చేరుకోడం?"

"మన కారుందిగా! సుబ్బుగాడికోసం పంపా సామగ్రి తీసుకు రమ్మని."

గోల్ఫ్ అనెక్సి హాలులోంచి వెనక వరండాలోకి అడుగు పెట్టాం. వైతరణి వాసన గుప్పుని గుండెలంతా నిండి పోయింది. కాస్త తల తిరిగి నట్లయింది.

"ముత్తూ! ఆరు కుర్చీలు - రెండు గుండ్రబల్లలు వెయ్యి. కాస్త అటు జీడి పప్పు, ఫింగర్ చిప్సు చెయ్యి తొందరగా...."

ముత్తు అతి హడావిడిగా ఏర్పాట్లు చేస్తున్నాడు. స్తంభానికి జేర్లబడ్డాడు. ఇలాంటి క్లబ్బులో మెంబరౌతానో! ఎప్పటికన్నా? చెయ్యి జేబు తడిమింది. రెండు రూపాయలు. అంతులేని పేరు ప్రఖ్యాతులు నా ఆస్తి. ఇలాంటి 'మిత్రులు' అప్పుడప్పుడు పిలుస్తుంటారు. నన్ను ఎందుకు పిలుస్తారో? ఈ 'మిత్రులు' ఎవళ్ళు నా పుస్తకం ఒక్కటి చదవ లేదు. కాని గొప్ప రచయితనని ఒప్పుకుంటారు.

రెండు కార్లు ఆగాయి. అవతల ఒక దాని వెనక ఒకటి. తెల్లని ఇద్దరు వ్యక్తి ఒక్కడూ దిగాడు ఒక కారులోంచి తెల్లగా చీకటి హాల్లోంచి నడిచి వచ్చాడు లోపలికి. సోమ్స్. "ముత్తూ! ముత్తూ! ఇడియట్ హాల్లో లైట్ వెయ్యాలని తెలీదూ?" అన్నాడు ఆత్రంగా.

'లైటెందుకండీ! చీకట్లో ఉంటే వెలుగులోవన్నీ స్పష్టంగా చూడొచ్చు.'' అన్నాడు తెల్ల ఇద్దరు వ్యక్తి. చీకట్లో 'ఇద్దరు' ఎలా కనిపించింది నాకు? కన్ను చూడలేక పోయినా, మెదడు గ్రహించింది.

"ఇతను మా ఫ్రెండు నవలలు రాస్తాడని...."

"వారిని చూడలేదు గాని, తెలుసు."

"వీరు ఫలానా ఫలనా....కొత్త

కాంగ్రెసు ఎం. పి, ' అన్నాడు సోమ్స్.

మూడు కుర్చీలూ ఆక్రమిస్తుంటే, రెండో కార్లో జనాన్ని గమనించి నాకు ఆత్రం యెక్కువైంది.

''నేనే తీసుకురమ్మన్నాను మిమ్మల్ని మిమ్మల్ని కలుసుకోవాలని ఎలా కాలంగా నేను యూరప్‌నించి తిరిగొచ్చినప్పటి నించీ....'' అన్నాడు ఖద్దరు ఎం. పి.

'సామగ్రి రంగ ప్రవేశం. రామసుబ్బు రంగారావు వైతాళికులు ఖద్దరు ఎం. పి. మాటలు తాత్కాలికంగా చెవికి ఎక్కలేదు నాకు.

'మిస్ సుందరీ ఒళ్ళె ప్రఖ్యాతనర్తకి' రంగారావు ప్రకటన.

సోమ్స్ అతి చాకచక్యంగా ఖద్దరు ఎం. పి పక్క చేతుల్లేని కుర్చీలో కూర్చోపెట్టాడు సామగ్రిని. అతను లోక సభా మర్యాద ననుసరించి "స్వాగతం"అన్నాడు. రాజకీయ దరహాసం జతచేసి కాస్తనడుం ఎత్తినట్టు ఎత్తి వెంటనే ఇవంక తిరిగి వెనకటి సంభాషణ, అంటే పరిచయం కలిగినప్పటినించీ అందుకున్నాడు.

''నేను యూరప్ నించి తిరిగొచ్చినప్పటినించీ.''

తెలుసయ్యా. పేపర్లో పడిందిగా నీ బొమ్మతోసహా! సర్కారు సొమ్ము తేరగా వొస్తే, యూరప్ ఏమిటి, చంద్రమండలందాకా పోయొస్తాను నేను.

''ఫ్రాంక్ ఫర్ట్‌లో నా ప్రసంగం ఒకటి రికార్డ్ చేశారు రేడియోకి.'

చెయ్యరూ మరి! మన ఎం. పి. లు యెంత వాళ్లో పై దేశాల వాళ్ళకేం తెలుస్తుంది!

' అందులో మీ నవలని గురించి రెండు నిమిషాలు చెప్పాను—మీ 'అభ్యాగతులు' నవలని గురించి.''

నా నవలా? అభ్యాగతులా? అది చదివిన ఎం. పి చదివి అర్థం చేసుకున్న ఎమ్. పి, దాన్ని గురించి పరదేశంలో రేడియో ప్రసంగంలో రెండు నిమిషాలు మాట్లాడిన ఎమ్. పి ఒకడున్నాడా!!

''గుంటర్ గ్రాస్ రచనా శిల్పానికి ఉన్న పోలికలు...."

ఏ దేశాడు అమ్మగాడిద కొడుకు! పరవాలేదు. గుంటర్ గ్రాస్‌ని చదివిన ఎమ్. పి; ఒకడున్నాడంటే దేశానికి వినాశం అంత మరీ దగ్గర్లో లేదని ఒప్పుకోవాలి!

''వేదాలు—తర్కించాడు.''

నా మెప్పుకి ఈ సంభాషణ అంతగానచ్చలేదు. మగువమధువుల జములు అల్లికవలలో ఎమ్. పి. గారిని పట్టాడని అతని ఆత్రం. పానీయం గ్లాసుల్లో స్వయంగా పోస్తూ సుందరీ పిళ్ళె చెవిలో గుసగుసలాడాం. సుందరీ పిల్లి—చల్లని ఐస్ సోడా విస్కీ మీద పోసి, చురుకుగా చెమరుస్తున్న గ్లాసు ఆ చేత వయ్యారంగా ఎమ్. పి. గారికి అందించబోయింది. సాహిత్యప్రియ ఎమ్. పి. చేత్తో అందుకోబోయాడు. వయ్యారంలో గారం జతచేర్చి 'ఉహూ' అంది. అని పెదవుల కందించింది. ఎమ్. పి. చప్పరించకుండా ఆమె వంక చూసి

''పిల్లే! సంస్కృత సంబోధన, తప్పు పట్టుకోవద్దు—ఎవరి చేత్తో వారు పట్టుకుని చప్పరిస్తే తప్పు విస్కీ పట్టివ్వదు.''

గ్లాసు తన చేతిలోకి తీసుకున్నాడు.

ఎమ్. పి. మరొక చేతితో ఆమెడా వేలు కదిలించాడు. గ్లాసు బల్లమీద పెట్టి, ఆ చేత్తో ముత్తు పెట్టిన ఫింగర్ చిప్స్ కాస్త మిరపకాయ సాస్‌తో జోడించి ఆప్యాయంగా నమిలి. మరొక గుక్కెడు విస్కీ తాగి,

''మీరు ఆ నవలని ఇంగ్లీషులోకి తర్జుమా చేయించి ఇవ్వగలిగితే పబ్లిషర్ని నేను చూసిపెడతాను. ఇంగ్లీషు తర్జుమా—బాగుంటే—అమెరికా లో పబ్లిష్ చేయించవచ్చు జర్మన్ వెర్షన్ గారంటీ ''

'పిల్లే' ఆయన మీదికి జరిగింది. ఆమెడా వేలు ఆయన వలపులు ఆమె చేల చెరంగు మాటున చిన్నకల్లోలం లేవదీస్తున్నాయి. 'పిల్లే' మరి కాస్త ఒరిగింది.

నా చెయ్యి అనుకోకుండా జేబు తడిమింది. రెండు రూపాయి కాగితాలూ నా జీవిత పునాది రాళ్ళలా తగిలాయి. సోమ్స్ పొరబడి సిగరెట్టు అందించాడు. పిస్టల్‌లాంటి లైటర్‌తో వెలిగించాడు.

''సింగపూర్‌లో కొన్నా." అన్నాడు కాస్తగర్వంగా,

అరగంట వరకు అసందర్భమైన సంకోచాలతో సంభాషణ నడిచింది.

''బాంగ్లా విషయం నిండా బాగా చెప్పినాడు'' రామసుబ్బు.


''లిక్కర్ లైసెన్సు దండిగా ఇచ్చి పారేస్తున్నారు - నేనూ పెట్టా—'' రంగా,

"ఆదర్శాలకీఆచరణకీ మధ్య అంతరం మనదేశంలో ఉన్నంత ఎక్కడ లేదు.'' ఎమ్. పి.

"మన ప్రస్తుత పార్టీయే దానికిసాక్ష్యం' నేను కాస్త తెలివి తక్కువగా-తిక్కగా సోమ్స్ కంగారు ఎమ్. పి దరహాసం 'పిల్లే' పీనపయోధర మార్దన చంచన కర

''ఈ ఉద్యోగానికి చాలా బాధ్యత ఉన్న వ్యక్తి కావాలి....'' అన్నాడు యజమాని.

''అది నేనే. నేను ఇదివరకు ఎక్కడ పని చేసినా, ఏ పొరపాటు జరిగినా నన్నే బాధ్యుడని నిర్ణయించేవాడు!'' అన్నాడు దరఖాస్తుదారుడు.




యుగశాలి.' ఆలోచనా పూర్వకంగా అన్నాడు.

"వాస్తవికంగా బ్రతకడు, ఆలోచించడం మనకి అలవాటు కావాలి. ఎంత పాత చింతకాయ పచ్చడి ప్రాచీనత్వాన్ని గురించి చర్చిస్తూ చచ్చు బ్రతుకులు బ్రతికి ఏం లాభం? చెప్పేదానికీ చేసేదానికి పొత్తుకలవాలి." మనమిత్రుడు ఆ వచనం అద్భుతంగా రాశాడు. దురదృష్టవశాత్తూ రచయితల్లోనే చాలా మందికి అది అర్థం కాదు. మన రచయితల్లో నూటికి తొంభై మంది కొన్ని విజవ సిద్ధాంతాల్ని గీటురాళ్ళుగా పెట్టుకుని మానవ లోకాన్ని పరిశీలిస్తారు. న్యాయధర్మాల విషయంలో. ఏ వ్యక్తికా వ్యక్తికి భిన్న భిన్న కోణాలు-ఉన్నాయని వాళ్ళెరుగరు.

సోమ్స్ సుఖంగా లేడు. పిల్లే ఎం. పి. ఒడిలో తల వాల్చి కొరవంత తెరుచుకున్నోరు ముఖం చేపిన పుండులాగుంది. పెదవుల కొసన చిరుతడి తెల్లగా ఎండి చారిక కట్టింది

సోమ్స్ తోచక. విస్కీ మళ్ళీపోశాడు.

"నిద్రపోయింది.' —రంగా.

"ఓవర్ వర్క్."— రామసుబ్బ అసహ్యమైన ఛలోక్తి.

"కవిగారు ఈమెను ఎక్కడైనా లోపల నిద్రబుచ్చి వస్తారా?" ఎమ్. పి.

"ఊ" అంటానేమోనని సోమ్స్‌గారి ఆదుర్దా. నా వంక కొరకొరచూశారు.

"ఆ శక్తి మీకుంది. దేశంలో అపోజిష నంతా పడుకోబెట్టేశారు, మొన్న ఎలెక్షన్స్‌లో"—

ఎమ్. పి, నవ్వు. కత్తిలేని నవ్వులాగే ధ్వనించింది. "పిల్లే:"అన్నాడు, అందులో ఆప్యాయత ఉంది. నిజంగా సోషలిస్టే. తన హోదా గుర్తులేనట్టు, 'పిల్లే'తో సహా అందరం సమానులమైనట్టు వ్యవహరించాడు. మెల్లగా నడిపించి లోపలికి తీసుకుపోయాడు.

అయిదో రౌండ్ తరువాత రమ్మీ మొదలెట్టాం. రామసుబ్బు పేక కలుపుతుంటే సోమ్స్ నన్ను పక్కకిపిలిచాడు.

"నువ్వంటే మహాగురి వాడికి, ఇండస్ట్రియల్ ఆల్కహాల్ దరఖాస్తు పెట్టాము. నువ్వు కాస్త గట్టిగా చెప్పావంటే వీడు ఇప్పించేస్తాడు," అన్నాడు.

"ఏదోఉందని ముందేఅనుకున్నానులే ....దానిలో మీ కేమన్నా లబ్ధి ఉందా అని అడిగా ననుకో...." కాస్త తెలివి రగిలి అన్నాడు.

"నీకూ నాకూ మధ్య ఎవరిది? అన్న ప్రశ్న ఉంటుందా? నీ ఇంటద్దె ఎన్నిసార్లు కట్టాడు? నీ టెలిఫోన్ బిల్స్ ఎన్నిసార్లు కట్టాడు?".

"ఆ సంగతే చెపుతాను. నే నీ ఉపకారం చేస్తే నా టెలిఫోన్ బిల్లు...."

"ఒరే, వేళాకోళం కాదు. ఏడాదికి అయిదారు లక్షలు మిగులుతుంది. ఎల్లుండి మళ్ళీ పోతున్నాడు ఢిల్లీ. రేపే చెప్పాలి."

రామసుబ్బు ఆటకి పిలిచాడు. ముక్కలు తీశాడు, రంగులు అతుక్కుపోయాయి, వైతరణి విస్కీ వాసన వెయ్యడం మొదలుపెట్టింది. నేను నెగ్గా

న్నాడు. ముగ్గురూ ఆ కౌంటులు-ముప్పై రూపాయలు, సోమ్స్ గాడు నా ముక్కలు చూసి నన్ను నెగ్గించినట్టు చూచాయగా తెలుసు. ఆలోచనలన్నీ అలుక్కుపోయిన సందర్భంలో—

"పిల్లే" ఎమ్. పి. లంచ్ ప్రవేశం.

"రేపు చాలా ఎంగేజ్ మెంట్సున్నాయి - సెలవు.

"మా వాడు మిమ్మల్ని రేపు మధ్యాహ్నం లంచికి పిలవాలని—" "సోమ్స్.

"ఆవిడ నెందుకు బాధ పెట్టడం?" నా వంక తిరిగి "ఆ విడ ఒకరు ఉండిఉంటారని నమ్మకంతో అన్నాను.' అని పూర్తి చేశాడు. ఎమ్. పి.

"రూఢిగా, నా అస్తిత్వం ఎంత నిజమో—అంత ...."

"మీరే రాకూడదూ మా గెస్ట్‌హౌస్‌కి. ఈ రాజకీయ మిత్రులనుంచి నాకు విడుదల దొరుకుతుంది" అన్నారు ఎమ్. పి.

"తప్పకుండా వస్తానంటే నా కారులో పంపిస్తా" సోమ్స్.

"మీ కందరికీ ఆ కారు ఇరుకౌతుందేమో. ఇరుకులోనూ ఒక సుఖం ఉంది గాని—ఆయన వస్తానంటే కవిగారిని ఇంటిదగ్గర దింపేసిపోతాను '—ఎమ్.పి.

కారులో వెనుకసీట్లో, కాస్త తేలిపోతూ, విమానంలోలాగ రోడ్డుమీద తెల్ల గీతలు రెండు ముక్కలుగా చీలిపోతుంటే దీక్షగా చూస్తున్నాడు.

ఎమ్. పి. అన్నాడు.

"ఇండస్ట్రియల్ ఆల్కహాలు పర్మిట్ కోసం దరఖాస్తు పెట్టారు." కాస్త లేచి కూర్చున్నారు.

"మిమ్మల్ని చెప్పమన్నాడా?"

'నేను ఔననలేదు.

"అసలు వాళ్ళందరికీ దండిగానే ముట్టజెప్పారు. లంచేత ఇస్తారు. "మీరు కనీసం పాతికవంతు వాటా అడగండి. వొదిలిపెట్టొద్దు."

అడగడం నా చేతగాదు. అడిగినా ఏదో చెప్పి ఎగ్గొడతారు. అప్పుడప్పుడు అప్పులిచ్చి తన రుణం తీర్చుకుంటాడు ....లాభం లేదు."

"నా కాశ్చర్యం వేసేదేమిటంటే—మీరు ప్రతి మనిషినీ పుస్తకంలా చదవగలరు. వాళ్ళకి పై చెయ్యిగా ఎందుకుండలేరు?"


"నేనూ మనిషినిగనక. నాలో రచయితది పై చెయ్యే. మనిషిని మాత్రం. కాస్త వచ్చుతరహా."

"ఎం. పి. ఆప్యాయంగా నా చెయ్యి నొక్కాడు. మర్నాడు కలుసుకుందామన్నారు" '

కారు దిగి మెట్లెక్కుతుంటే అలవాటు కొద్దీ జేబు తడుముకున్నాను. అసలు రెండు రూపాయి నోట్లతోపాటు, ముప్పై రూపాయలు సోమ్స్ ముట్టజెప్పిన లంచం-కాస్త మనసుకి ధైర్యం ఇచ్చింది.

మంచంమీద పడుంవాల్చి. కలలతో నిండిన కలత నిద్రలో మునిగిపోయాను. వాటినిండా భావిని గురించిన ఆశా స్వప్నాలు—'అభ్యాగతులు' మిలియన్ ప్రతులు అమ్ముడు పోయింది. నేను చంద్రమండలంలో ఉన్నాను. పక్కకి ఒత్తిగిలితే జేబులో ముప్పై గుండెకు తగిలి కల కరిగిపోయింది.

ఆ తరవాత తెర పడిపోయింది. రంగభూమి కాళీ—చీకటి—



---

✻ సుప్రసిద్ధ నటునితో ఒక అందాలరాశి "ఇంతకు ముందే పత్రికలో మీ బొమ్మ చూసి ముద్దు పెట్టుకున్నాను." అన్నది.

"ఆ బొమ్మ తిరిగి ముద్దు పెట్టిందా?" అన్నాడా నటుడు.

"లేదు.... ఏం?" అన్నదామె.

"అలా ఐతే ఆ బొమ్మ నాది కాదు!"